# కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుంది



బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- ప్యాకేజీలతో ప్రలోభాలకు తెరలేపారు
- అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్ఎస్‌లో చేరిన కుమ్మరోనిపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు

అమ్రాబాద్, నవంబర్ 7 : కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే ప్యాకేజీలు ప్రకటిస్తూ ప్రలోభాలకు తెరలేపిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపించారు. మంగళవారం మండలంలోని కుమ్మరోనిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్యులు, కార్యకర్తలు అచ్చంపేటలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల మాట్లాడుతూ ఈ ప్రాంత వాడిని అని చెప్పుకొనే కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తుందని, ప్యాకేజీలు ప్రకటిస్తూ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యులను బలవంతంగా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని ఆరాటపడుతుందని ఆయన తెలిపారు. గత 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసేందేమీ లేదనే విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన అభివృద్ధి, ప్రజల కోసం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో మండలంలో కాంగ్రెస్ కులం పేరుతో ఓటర్లను మభ్యపెట్టి తమవైపు తిప్పుకోవాలని చూస్తున్నారని, ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకోవాలి అనుకోవడం సిగ్గుచేటని ఇవన్నీ చూస్తూ ప్రజలు సహించరని ఓటుతోనే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా డిసెంబర్ 3న వెలువడే అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అచ్చంపేట గడ్డంపై ముచ్చటగా మూడోసారి గులాబీజెండా ఎగరడం ఖాయమని అది చూసేందుకు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు. మరో 5 ఏండ్లపాటు బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం, అచ్చంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని లిఫ్టు ఇరిగేషన్లు, ప్రాజెక్టులతో మన నల్లమలలో ప్రతికుంటకు సాగునీరు అందిస్తామని నల్లమలను అభివృద్ధికి నిదర్శనంగా చూపిస్తామని ఆయన తెలిపారు. ఇంటింటికీ తాగునీరు, 24గంటల విద్యుత్, సంక్షేమ పథకాలు రైతును రాజుగా నిలిపిన ఘనత మన బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా మండలంలోని కుమ్మరోనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్యులను ప్రలోభాలకు గురిచేసి నీచమైన ప్యాకేజీలతో కాంగ్రెస్ కండువాలు కప్పిందని వారి కుట్రలను గ్రహించి బీఆర్ఎస్ నాయకులు తిప్పికొట్టి తిరిగి సొంత గూటికి చేరారని వీరితో పాటు కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, పదిమంది కొత్తగా ఓటు హక్కు పొందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు. అచ్చంపేట అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వెంటే మేమంతా ఉంటామని ఆయన హ్యాట్రిక్ విజయం సాధిస్తారని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాసులు, బాల్‌నారాయణ, రామస్వామి, వినోద్, జంగయ్య, ఎల్లయ్య, శివ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి

ఉప్పునుంతల, నవంబర్ 7 : అచ్చంపేట నాకు రాజకీయంగా జన్మనిచ్చిందని అచ్చంపేట ప్రజలను నాగుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం ఉప్పునుంతల మండలంలోని సీబీతండా, పూర్యానాయక్‌తండా, పెనిమెళ్ల, గువ్వలోనిపల్లి, లత్తీపూర్, పిరాట్వానిపల్లి, అయ్యవారిపల్లి, కొరటికల్, తాడూర్, ఉప్పునుంతల తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల మాట్లాడుతూ అరవైఏండ్లలో జరిగని అభివృద్ధిని కేవలం తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించదని, బీడు భూముల్లో సిరులు పండించేందుకు సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అందుకే ప్రజలకు బీఆర్ఎస్‌ను ఆదరించి మరోసారి కారు గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రావు, విండో చైర్మన్ భూపాల్‌రావు, నాయకులు గోపాల్‌రెడ్డి, భాస్కర్, సర్పంచులు ఉన్నారు.



తాడూరులో ఇంటింటి ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మన పథకాలు దేశానికే ఆదర్శం
- కాంగ్రెస్ వస్తే అంతా ఆగమే..
- తాడూరు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తాడూరు, నవంబర్ 7 : తెలంగాణలో బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. మంగళవారం తాడూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీని శుభ్రం చేసి, కూలీలతో కలిసి పిల్లర్ పిల్లింగ్ బాక్స్ ఫిట్ చేసి ఆకట్టుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయని గుర్తుచేశారు. అందుకే అభివృద్ధి చేసే నాయకులకు ప్రజలు అండగా నిలవాలని ఒక వేళ తప్పి కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్టం ఆగం కావడం ఖాయమని, ఇప్పుడు 24గంటలు ఇచ్చే కరెంట్ మూడు గంటలే ఇస్తారని, రైతుబంధు లాంటి పథకాలు ఉండవని ఆయన వివరించారు. ప్రజలందరూ బీఆర్ఎస్ వెంట ఉండి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ శివలీల, సర్పంచ్ యాదమ్మ శ్రీనివాసులు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు యార రమేశ్, మాజీ సర్పంచ్ సుజాత, నాయకులు వెంకట్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాలగౌడ్, లక్ష్మయ్య, శేఖర్‌గౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, రాములు, మశన్న, కృష్ణయ్య, గౌరీకుమార్, మహేందర్, బాలకృష్ణ, సర్పంచులు ఉన్నారు.

# ఐదో రోజూ 19 నామినేషన్లు

- కొల్లాపూర్, జడ్చర్లలో ఎనిమిది, నాగర్ కర్నూల్, అచ్చంపేటలో నిల్
- నామినేషన్ దాఖలు చేస్తున్న వారిలో స్వతంత్ర అభ్యర్థులే ఎక్కువ

మహబూబ్‌నగర్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నామినేషన్ల పర్వం కొనసాగుతున్నది. నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఆదివారం మినహా మిగతా రోజుల్లో ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఐదోరోజైన మంగళవారం జిల్లా వ్యాప్తంగా 19 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆయా నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లను దాఖలు చేస్తున్నారు. ఇంకా నామినేషన్లకు మూడు రోజులు గడువు మాత్రమే ఉంది. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులంతా 9వ తేదీన నామినేషన్లు వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మిగతా పార్టీ అభ్యర్థులు కూడా అదే రోజు నామినేషన్ వేసే అవకాశం ఉంది. కాగా కొల్లాపూర్‌లో రామస్వామి, నీలం కృష్ణయ్య, తలారి బాలవర్ధన్ స్వతంత్ర అభ్యర్థులుగా, ఆది సంధ్యారాణి ధర్మసమాజ్ పార్టీ తరపున నామినేషన్ వేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో బహుజన ముక్తి పార్టీ నుంచి ఇమ్మడి ఆనంద్, బీజేపీ నుంచి చిత్తరంజన్‌దాస్, సీపీఐ నుంచి వెల్జాల్ బసవయ్య, శంకర్‌నాయక్ నామినేషన్ వేశారు. గద్వాల నియోజకవర్గంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున సుబ్బారావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన గొంగళ్ల రంజిత్‌కుమార్, దేవరకద్రలో స్వతంత్ర అభ్యర్థి రాము, ధర్మసమాజ్ పార్టీ నుంచి జంగయ్య, కల్వకుర్తిలో నేష్నలిస్టు కాంగ్రెస్ నుంచి జటావత్ రాంచంద్రునాయక్, సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా కమ్యూనిస్టు నుంచి పాలాది కిరణ్‌కుమార్, అలంపూర్‌లో సత్వంత్ర అభ్యర్థి మేరమ్మ, బీజేపీ తరపున మాదన్న, మక్తల్‌లో బీఎస్పీ నుంచి దశరథ్, మహబూబ్‌నగర్‌లో స్వతంత్ర అభ్యర్థిగా మున్నూరు రవి, వనపర్తిలో ధర్మ సమాజ్ పార్టీ తరపున బంకల ఎల్లయ్య నామినేషన్లు దాఖలు చేశారు.

# కాంగ్రెస్ వస్తే అంధకారమే..

- మీ బిడ్డను మరోసారి ఆశీర్వదించండి
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం



మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, నవంబర్ 7 : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పూర్తిగా అంధకారమేనని, గొల్ల కురుమలు మనుగడ కోల్పోవడం ఖాయమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఆమనగల్లులో గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, రాష్ట్ర గొర్ల, మేకల అభివృద్ధి సమాఖ్య చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 7.63 లక్షల గొల్ల కురుమల కుటుంబాలు ఉన్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్లకురుమలకు మొదటి విడుతగా 6వేల కోట్లతో 3.80 లక్షల యూనిట్లు గొర్రెల పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గొల్ల కురుమలు వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారని వారిని ఆదుకున్న ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అన్ని పథకాలను నిలుపుదల చేసినప్పటి కీ సీఎం కేసీఆర్ గొల్ల కురుమలపై ఉన్న ప్రేమతో గొర్రెలు పంపిణీ చేశారన్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డికి ఎమ్మెల్సీగా రాజకీయ భిక్ష పెట్టిన సీఎం కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆయనన్ను అడ్డుకోవాలని సూచించారు. బీజేపీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టాలని ఓట్లు దండుకోవాలని చూస్తుందని ఈ రెండు పార్టీలను రాష్ట్ర ప్రజలు నమ్మరాని ఓటుతో తగిన బుద్ధి చెప్పటం ఖాయమన్నారు. కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలవరని ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్‌రెడ్డి తన టికెట్ కసిరెడ్డికి అమ్ముకున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. 2003లో ఇదే రోజు నాపైన మాడ్గుల మండలం పెద్ద మాడ్గుల- నర్సాయిపల్లి మధ్యలో నక్సల్స్ ఏకే 47తో 59 రౌండ్లు కాల్చినా నియోజకవర్గ ప్రజల దీవెనతో బతికి బయటపడ్డనన్నారు. అప్పుడే భయపడలేదని ఇప్పుడు ఎవరికీ భయపడనన్నారు. గొల్ల కురుమలపై సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రత్యేక ప్రేమతో నన్ను దీవించి కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం దూదిమెట్ల బాలరాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వచ్చేది లేదు సచ్చేది లేదని ఆ పార్టీలను బంగాళాఖాతంలో కలపలన్నారు. గుజరాతీ గులాములను, ఢిల్లీ గులాములను తరిమి కొట్టలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాజకీయ భిక్ష పెట్టగా ఎమ్మెల్సీలు అయిన కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి రాజకీయ విలువలు తెలిసి ఉంటే వెంటనే ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నిట్ట నారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుయాదవ్, ఉప్పుల రాములుయాదవ్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, యాదవ సంఘం నాయకులు తోట కృష్ణయాదవ్, కడ్తాల్ ఉప సర్పంచ్ రామకృష్ణ, పెద్దయ్యయాదవ్, గడ్డం నరేశ్‌యాదవ్, బన్నే వరుణ్, రాజేందర్ యాదవ్, బన్నే శ్రీను, శ్రీను యాదవ్, సురేశ్‌యాదవ్‌తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా సంఘాల పెద్దలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

# అభివృద్ధిని చూసే చేరికలు

- కాంగ్రెస్ నాయకులు మాటలు వింటే మోసపోతాం
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 7 : రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీరం మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తామని, అయితే కార్యకర్తలు ప్రభుత్వం అందిస్తున్న, అందించబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు వింటే మోసపోవడం తప్ప చేసెదేమీ ఉండదని, బీఆర్ఎస్ సుస్థిరపాలన అందించి అన్నివర్గాల వారికి ప్రయోజనం చేకూర్చుతుందని విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కేసీఆర్ సహాయ సహకారాలతో కొల్లాపూర్‌లో హార్టికల్చర్ కళాశాల, పాలిటెక్నికల్ కళాశాల మంజూరు చేయించినట్లు ఆయన గుర్తు చేశారు. మరోమారు ఆశీర్వదిస్తే కొల్లాపూర్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ప్రతిఒక్కరూ బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పవన్‌కుమార్‌శర్మ, దయానంద్‌తోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### ప్రజలంతా బీఆర్ఎస్ వైపే..

చిన్నంబావి, నవంబర్ 7 : ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని, కొల్లాపూర్ కోటపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని పెద్దదగడకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించి మూడో సారి కూడా కేసీఆర్ సీఎం కావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ఇంద్రాసేనారెడ్డి, పాండయ్య, మేకల మహిచంద్ర, జింకల రమేశ్, వేము బాలగౌడ్, గంగయ్య, భార్గవ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.